# స్వస్థత పరిచర్య - ఆరాధన క్రమము

## ఆదివారం ,12 ఫిబ్రవరి 2017

**అంశము:- సంఘ స్వస్థత పరిచర్యలో పాలిభాగస్థులగుట**

**1) ఆరాధనకు పిలుపు :-** కోత విస్తారమే గాని పనివారు కొద్దిగా ఉన్నారు, గనుక కోతకొరకు పనివారిని పంపుమని కోత యజమానుని వేడుకొనుడి. దేవుడు సంఘములో మొదట అపొస్తలులను, రెండవదిగా ప్రవక్తలను, మూడవదిగా బోధకులను , అటుపిమ్మట అద్భుతములు చేయువారిని, తరువాత స్వస్థపరచు వారిని, ఉపకారములు  చేయువారిని, ప్రభుత్వములు చేయువారిని , నానా భాషలు మాటలాడువారిని నియమించెను. ఎందుకనగా మేము దేవుని జతపనివారము, మీరు దేవుని యొక్క పొలము, దేవుని యొక్క ఆలయము.

**2) ఆహ్వానము : -** మన ప్రభువును , రక్షకుడైన యేసుక్రీస్తు నామములో మీలో ప్రతి ఒక్కరికి స్వస్థత పరిచర్య ఆదివార ఆరాధనకు ఆహ్వానిస్తున్నాము,ఈ రోజును ప్రత్యేక పరచి , మన సృష్టికర్తయైన దేవుడు యేసుక్రీస్తు శరీరములో అవయవములైన  మనలను ప్రతి ఒక్కరిని స్వస్థపరచినది జ్ఞాపకము చేసికొని ఉత్సహించెదము .

**3) ప్రారంభ ప్రార్థన / ఈ దినమునకు ఏర్పాటు చేయబడినది:**

మా జీవితములకు మూలమైనయున్న సర్వశక్తి మంతుడైన దేవా నీ సృష్టిని స్వస్థపరచుటలో సహకరించి పనిచేయు వారిని బట్టి నీకు వందనములు . స్తుతులు చెల్లించుటకు ఈ ప్రత్యేక సందర్భము కలుగజేసి నందుకు నీకు వందనములు. ఒకరితోనొకరు పంచుకొనుటకు స్వస్థతా వరమును మాకు ఇచ్చినందుకు మీకు వందనములు. దేవుని ప్రజలు ఆరోగ్యము ,స్వస్థత మరియు సంపూర్ణతను అనుభవించునట్లు సహాయపడు హస్తములను ఎడతెగక కాచి, పోషించి , బలపరచుచున్నందులకు మిమ్ములను స్తుతించు చున్నాము. కష్టములలో ఉన్నవారు తమ జీవితంలోని సవాళ్లను గ్రహించి వాటిని అదుపులో ఉంచుకొను లాగున మీ సంఘమనే శరీరమును మీ స్వస్థతతో ఆశీర్వదించుము. ఈ స్వస్థత పరిచర్య మమ్ములను ప్రతి ఒక్కరిని బలపరచి మమ్ములను సృష్టించుటలో మీ ముఖ్య ఉద్దేశమును నిజముగా నెరవేర్చునుగాక.

ప్రభువా మేము మీలో పాలిభాగస్థులుగానుండగా ఈ ప్రపంచము జీవించుటకు ఆశీర్వాదకరమైన స్థలముగా నుండునట్లు సహాయము చేయుడి . సంఘము స్వస్థత పరిచర్యతో కేంద్రముగానుండునట్లు మా ప్రయత్నములన్నిటిలో మీ ఆశీర్వాదములు మాతో నిలచి ఉండనిమ్ము మీ ఎడతెగని సన్నిధిలో మమ్మును తృప్తిపరచుము.

**4) ప్రారంభపాట :**

**5) అపోస్తులుల విశ్వాస సూత్రము / నైశ్యవిశ్వాస సూత్రము / వందన సమర్పణ / పాపపు ఒప్పుకోలు / విమోచనము :-**

**6) వేద వాక్య పఠణము :**

1. మొదటి పాఠము - కీర్తన 43 : 1-5
2. రెండవ పాఠము - ఎఫెసీ 4 : 1 , 11-16
3. మూడవ పాఠము - మత్తయి 16:15-20

**7) స్వస్థత పరిచర్యకు ఉపోద్ఘాతము :**

క్రీస్తు యొక్క స్వస్థత పరిచర్య క్రీస్తు యొక్క కరుణావాత్సల్యముపై ఆధారపడియున్నది. ఆయన ప్రతి ఒక్కరు సమృద్ధి జీవము కలిగి ఆత్మీయ , మానసిక , శరీర , భావోద్రేక మరియు సాంఘికం అనునవి. మన ప్రభువును రక్షకుడైన యేసుక్రీస్తు అదినుండి ఇప్పటి వరకు ప్రతి స్వస్థతకు మూలమై యున్నాడు. భారతదేశంలో 1905 వ సం॥లో మెడికల్ మిషనరీ అసోసియేషన ఆఫ్ ఇండియా (ఎమ్. ఎమ్. ఎ) అనే మిషనరీల సముదాయముచే ప్రారంభించబడినది. 1926 లో దీనిని క్రిష్టియన్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అని నూతన నామకరణం చేయడమైనది. నేటి వరకు సియమ్ ఏ . ఐ నందు 300 క్రిష్టియన్ మిషన్ హాస్పిటల్స్ కలవు . అందులో పేరుమోసిన మెడికల్ కాలేజీలు, వేలూరు మరియు లూధియానలో ఉన్నవి.ఇందులో పదివేలకంటే ఎక్కువ వైద్యపరిచర్యలో ఉన్నసమర్పణ కలిగిన క్రైస్తవ ఆరోగ్య నిపుణులు చేర్చబడి వున్నారు. మన దేశం యొక్క వివిధ ఆరోగ్య అవసరతలకు తగినట్లు ఈ పరిచర్య సహకరించుట లో అంతకంతకు బలపడుచు ముందుకు వెళ్ళినది. క్షయ , కుష్టు , మలేరియా , హెచ్.ఐ.వి ఎయిడ్స్ లాంటి అనేక వ్యాధిగ్రస్తుల మధ్య సి.యమ్.ఏ.ఐ సభ్యులు ప్రారంభ పనులు చేసియున్నారు.సి.యమ్.ఏ.ఐ ముఖ్య ఉద్దేశమేమనగా క్రీస్తుయొక్క ప్రేమ మరియు అజ్ఞకు లోబడి న్యాయమైన , ఆరోగ్యవంతమైన సమాజమును కట్టుటలో భారత దేశంలోని సంఘములకు స్వస్థత పరిచర్య ద్వారా సహకరించుట.

**8) ప్రసంగము కొరకైన సలహాలు :**

**అంశము :-** సంఘము యొక్క స్వస్థత పరిచర్యయలో పాలి భాగస్తులుగా ఉండుట.

**మత్తయి 16 :15-20 :** నీవు పేతురువు ఈ బండ మీద నా సంఘమును కట్టుదును పాతాళలోక ద్వారములు దాని ఎదుట నిలువనేరవని నేను నీతో చెప్పుచున్నాను.

**ఉపోద్ఘాతము :-** మనకు బలము ,శక్తి స్వస్థత మరియు గురి కలుగజేయు క్రీస్తు శరీరమైన సంఘము పై దృష్టి నిలుపుట. సంఘము దేవుని యొక్క స్వస్థపరచు కేంద్రము మరియు శక్తి గల ఇల్లు అక్కడ నుండి దేవుడు తన ప్రణాళికలు అమలు పరచును.

## నీవు క్రీస్తువు జీవము గల దేవుని కుమారుడవు

- యేసు క్రీస్తు మన జీవమునకు మూలమని తెలిసికొనుట ద్వారా వచ్చు బలము
- జీవముగల దేవుని తెలిసికొనుటలో గల శక్తి మనలను సంఘములో స్వస్థపరచువారలుగ చేయును.
- క్రీస్తును గూర్చిన కజ్ఞానము దేవుని ప్రజలు రూపాంతరము పొందుటకు కట్టబడుటకు, పోషింప బడుటకు స్వాతంత్రమునిచ్చును.

## ఈ బండపై నేను నా సంఘమును కట్టుదును :-

ఈ బండ మానవుడు మరియు ఎల్లప్పుడు మార్పు గల వాడు - అయినను క్రీస్తు మార్పులేని వాడు గనుక మనము జీవితమును పోషించువారముగా ఉన్నాము.

సంఘము అనునది అనేక తలాంతులు కలిగి ప్రజలచే కట్టబడిన గంభీరమైన భావముగా చిత్రీకరించబడినది.

దేవుని ఆత్మ , స్వస్థత , సంపూర్ణత కలుగకజేయును, సంఘ అభివృద్ధికి తోడ్పడుచున్నది.

ఈ బండ మనలను గురియొద్దకు చేర్చుటకు బలమునకు పట్టుత్వానికి గుర్తుగా వున్నది.

## పాతాళలోక ద్వారములు దాని ఎదుట నిలువనేరవు

- కనబడని సంఘము
- జయించుటకు వీలుకాని సంఘము
- సంఘము యొక్క ఉనికిని ఏశక్తియు తగ్గించలేదు.
- దేవుని యొక్క సృష్టిని స్వస్థపరచి మరియు సమకూర్చు గల శక్తి కలిగిన సంఘములో మనము భాగమై యున్నాము.

**ముగింపు:**సంఘము గుర్తింపదగిన ఒక శక్తి, అమర్త్యమైన శరీరమును సూచించు ఓడింపలేని ప్రజాగుంపు, యేసుక్రీస్తును రక్షకుడిగా, ప్రభువుగా విశ్వసించువారు, సంఘమునకు చెందిన వారు, ఈ శరీరము  ద్వారా మనము ఇతరులకు సహాయ పడగలుగుచున్నాము.

**ప్రార్థన :**

తండ్రీ, మీ విశ్వాలమైన మేము ప్రతి ఒక్కరు స్వస్థత అనుభవించునట్లు చేసిన మీ కుమారుని బట్టి వందనములు . నీ సృష్టికి ప్రకటించి, బోధించి , స్వస్థపరచు సేవలో మీరు మా సంఘమును బలపరచుమని ప్రార్థించుచున్నాము. ప్రభువా ప్రజల పట్ల మీ ప్రణాళికలు విని, అర్థము చేసికొని మా సంఘములో ఒక ప్రత్యేకతను కలుగజేయునట్లు సహాయము చేయుము. స్వస్థతా పరిచర్యలో అన్ని పరిస్థితులు, సవాళ్ళు ఎదుర్కొనులాగున సహాయము చేయుమని యేసు నామములో ప్రార్థించుచున్నాము. ఆమెన్ .

**విజ్ఞాపన ప్రార్థనలు :-** మా ప్రేమ గల పరలోకపు తండ్రి మా ఒక్కొక్కరి నిమిత్తము నీవు సృష్టించిన ఈ ప్రపంచమును అర్థము చేసుకొని, ఏలుచు, పోషించుటకు మీ స్వరూపములో మమ్ములను చేసినందులకు మీకు వందనములు. అవసరతలో అక్కరలలో వున్న వారిని మేము ఒకరిని ఒకరు పరామర్శించు లాగున మరియు సహాయపడునట్లు మాజీవిత ప్రయాణములో మాకు సహాయము చేయుము.

**ప్రభువా మీ కనికరము చొప్పున మా ప్రార్థన ఆలకించుము**

కృప గల ప్రభువా, పరలోకపు తండ్రీ , నీ ప్రజలకు స్వస్థతను తీసికొనివెళ్ళు మధ్యవర్తులుగా వుండునట్లు ప్రజలను తిరిగి కట్టువారుగా వుండునట్లు మేము మీ దర్శనము మరియు కలను నిజముగా ముందుకు తీసుకొని వెళ్లునట్లు నీ సంఘము కొరకు ప్రార్థించుచున్నాము.

**ప్రభువా మీ కనికరము చొప్పున మా ప్రార్థన ఆలకించుము**

ప్రభువా నీ ప్రజల క్షేమము కొరకు ఆయా స్థాయిలలో ఈ స్వస్థత బృందములో పనిచేయువారు నిజముగా కలిసి పనిచేయునట్లు ప్రతి ఒక్కరి కొరకు ప్రార్థించుచున్నాము. రోగులను పరామర్శించు ప్రతి ఆరోగ్య నిపుణునికి సహాయము చేయుమని ప్రార్థించుచున్నాము. ఈ స్వస్థత ప్రక్రియలో వ్యాధిని గుర్తించి సరియైన చికిత్స నిచ్చుటలో వారికి చేయూతనిమ్ము.

**ప్రభువా మీ కనికరము చొప్పున మా ప్రార్థన ఆలకించుము**

సర్వశక్తిమంతుడైన దేవా ! మన దేశములో ఆయా ప్రాంతములలో వున్న సి.యమ్. ఏ.ఐ సంస్థల కొరకు అందులో పనిచేయు ప్రతివ్యక్తి, అనారోగ్యముతో, బాధతో వున్న వారికి మీ కుమారుని ప్రేమ చూపునట్లుగా సహాయపడుమని ప్రార్థించుచున్నాము. ఈ స్వస్థత పరిచర్యలో ఎవరెవరు ఇబ్బంది పడుతున్న వారి సామర్థ్యముతో పరిస్థితికి అనుకూలముగా పనిచేయుటకు సహాయము చేయుము.

**ప్రభువా మీ కనికరము చొప్పున మా ప్రార్థన ఆలకించుము**

ప్రభువా, భారత దేశములోని సంఘములకు, స్వస్థపరచే హస్తమైన సి.యమ్.ఏ.ఐ, నీ సంఘమైన ప్రజలు, సమృద్ధి జీవము అనుభవించకుండ అటంకపరిచే కారణములను పరిష్కరించుటకు సహాయము చేయుమని ప్రార్థించుచున్నాము.

నీ సంఘము పరిచర్య చేయుట ద్వారా ప్రజల జీవిత లక్షణములను పెంపొందింప చేయుటలో ఒక్క మార్పు వచ్చునట్లుగా సహాయపడునట్లు ఆశీర్వదించుము.

**ప్రభువా నీ కనికరము చొప్పున మా ప్రార్థన ఆలకించుము. ఆమెన్**

నాయకుడు ఇతర ప్రార్థన అంశములను చేర్చుకొనవచ్చును. తదుపరి కాపరి యొక్క ప్రార్థనతో ముగించవచ్చును.

**పాట : (కానుకలు సేకరించుట)**

(ప్రభుభోజన సంస్కారము ఆచరించుచున్న ఎడల - దానికి సంబంధించిన ఆరాధన క్రమము అనుసరించి ముగింపు ప్రార్థన, ఆశీర్వదముతో ముగించవచ్చును.)

**స్వస్థత పరిచర్య ఆదివారమున సేకరించిన కానుకలు ఈ క్రింది చిరునామాకు పంపగలరు .**

**సి.యమ్.ఏ.ఐ ఆఫీస్ , ప్లాట్ నెం 2 , ఎ-3 , లోకల్ షాపింగ్ సెంటర్, జనకపూరి , న్యూఢిల్లీ.**

**లేదా**

**డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా చెక్ మూలమున " సి.యమ్.ఏ.ఐ" న్యూఢిల్లీ పేరున పంపవలెను.**